తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
వరంగల్ - ఆదిలాబాద్
హన్మకొండ | జనగాం | ములుగు | నిర్మల్ | మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి | కొమురం భీం ఆసిఫాబాద్
మహబూబాబాద్
శనివారం
4 అక్టోబర్ 2025
పేజీలు : 08

# రంగశాయిపేటలో రావణవధ

## రావణ ప్రతిమకు నిప్పంటించిన మంత్రి కొండా సురేఖ, వరంగల్ మేయర్ గుండు సుధారాణి

**వరంగల్ ఈస్ట్, అక్టోబర్ 03 (జనం సాక్షి) :** రావణవద కార్యక్రమాన్ని మన తెలంగాణ రాష్ట్రంలో ఉరుసు రంగలీల మైదానం తర్వాత పెద్దఎత్తున ఈ రంగశాయిపేట లోనే అంత ఘనంగా నిర్వహించడం అభినందనీయమని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మాత్యులు కొండ సురేఖ అన్నారు. గురువారం విజయదశమి రోజున సాయంత్రం రంగశాయిపేటలోని మహంకాళి గుడి ఆవరణలో దసరా ఉత్సవ సమితి అధ్యక్షులు గుండు పూర్ణచందర్ ప్రధాన కార్యదర్శి దామెరకొండ కరుణాకర్ ల ఆధ్వర్యంలో నిర్వహించిన రావణవధ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖామంత్రి కొండా సురేఖ, గ్రేటర్ వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి లు హాజరై రావణ ప్రతిమకు నిప్పంటించారు. ఈ కార్యక్రమాలకు ముందు ఉత్సవ సమితి వారు కరుణాకర్ బృందంతో ఏర్పాటు చేసిన ఆర్కెస్ట్రా ప్రోగ్రాంతో పాటు మిరుమిట్లు గొలిపే బాణాసంచాలను కాల్చడం వలన ఈ ప్రాంతమంతా పండుగ వాతావరణం నెలకొన్నది. ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనడంతో ఈ ప్రాంతమంతా కిక్కిరిసి పోయినది. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ ఈ రావణవధ కార్యక్రమాన్ని ఇంత ఘనంగా నిర్వహించినందుకు దసరా ఉత్సవ సమితి వారిని అభినందిస్తున్నానని అన్నారు. విజయదశమి రోజున ప్రజలంతా ముందుగా జమ్మి పూజలు చేసుకుని దసరా పండుగను నిర్వహించుకోవడం మన సాంప్రదాయమని అన్నారు. దసరా పండుగ రోజున పాలపిట్టలను దర్శించుకోవడం కూడా మన సాంప్రదాయాలలో భాగమని ఇప్పుడు అవి కనుమరుగవుతున్నాయని, రాబోయే రోజులలో పాలపిట్టలను పెంచే విధంగా వన్యప్రాణుల సంరక్షణ వారు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ విజయదశమి రోజు నుండి ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని వారికి అన్ని విజయాలు చేకూరాలని కోరుకుంటు ప్రజలందరికీ విజయదశమి శు భాకాంక్షలు తెలియజేస్తున్నానని అన్నారు. నగర మేయర్ గుండు సుధారాణి మాట్లాడుతూ ఆనాడు రావణుడు సీతను అపహరించి చేస్తున్న ఆగడాలను అరికట్టడానికి శ్రీరాముడు రావణుడిని సంహరించారని అన్నారు. చెడుపై మంచి సాధించిన విజయాన్ని విజయదశమి పండుగగా జరుపుకుంటున్నామని అన్నారు. రంగసాయిపేటలో ఇంత పెద్ద ఎత్తున రావణవద కార్యక్రమాన్ని గత 41 సంవత్సరములుగా నిర్వహిస్తున్నందుకు ఉత్సవ సమితి వారిని అభినందిస్తున్నానని ప్రతి సంవత్సరం ఈ కార్యక్రమానికి మున్సిపల్ కార్పొరేషన్ ద్వారా లైటింగ్ సౌకర్యంతో పాటు ఇతర ఏర్పాట్లు చేస్తున్నామని ఈ సంవత్సరం కొత్తగా ఎల్ఈడి స్క్రీన్ లను కూడా ఏర్పాటు చేశామని తెలిపారు. దసరా ఉత్సవ సమితి అధ్యక్షులు గుండు పూర్ణచందర్ మాట్లాడుతూ స్థానిక పెద్దలందరి సహకారంతో ఈ రావణవద కార్యక్రమాన్ని క్రమం తప్పకుండా నిర్వహిస్తున్నామని ఇందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేస్తున్నామని అన్నారు. ప్రభుత్వం ద్వారా మున్సిపల్ కార్పొరేషన్ తో పాటు ఇతర డిపార్ట్మెంట్ల ద్వారా అన్ని ఏర్పాట్లు చేయించినందులకు మంత్రి కొండా సురేఖ మేయర్ గుండు సుధారాణి లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామని అన్నారు. ప్రధాన కార్యదర్శి దామెరకొండ కరుణాకర్ మాట్లాడుతూ ఈ రావణవధ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేస్తున్నామని ముందు ముందు కూడా ఈ కార్యక్రమానికి ప్రజలందరూ సహకారం అందించాలని కోరారు. ఈ రావణవధ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోపాల నవీన్ రాజ్, 42 వ డివిజన్ కార్పొరేటర్ గుండు చందన, 41 వడివిజన్ కార్పొరేటర్ పోషాల పద్మ, మాజీ కార్పొరేటర్ కేడల పద్మ, నాయకులు మంతెన సునీత, మీసాల ప్రకాష్, దసరా ఉత్సవ సమితి ప్రతినిధులు ముత్తినేని రామమూర్తి, కొక్కొండ భాస్కర్, పరికిపండ్ల రాజేశ్వర్, మండల లక్ష్మయ్య, బివి రామకృష్ణ ప్రసాద్, డాక్టర్ కోట శ్రీధర్ కుమార్, మదుపోజు రామ్మూర్తి, శంకేసి వెంకటేశ్వర్లు, భక్కి వంశీ, బజ్జూరి వీరేశం, పాకాల మనోహర్, డాక్టర్ రేణికుంట్ల ప్రవీణ్ కుమార్, ఏలుగు అశోక్, పస్తం బిక్షపతి, పాకాల రాజేందర్, కంచ రమేష్, గుండు నవీన్ కుమార్, వంగరి శ్రీనివాస్, ఆడెపు రఘు, దేవునురి వెంకటేశ్వర్లు, కన్నబోయిన కుమార్, అల్లం వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.







# రాజా శ్యామల భక్తులకు బహుమతుల ప్రదానం

**నిర్మల్ బ్యూరో, అక్టోబర్ 03(జనంసాక్షి) :** దసరా శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంలో నిర్మల్‌లోని శ్రీమాతా రాజశ్యామల పీఠం ఆవరణలో భక్తి, ఉత్సాహం నడుమ ముక్కుపుడక లక్కీ డ్రా ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుమారుపది వేల కు పైగా భక్తులు పాల్గొని తమ పేర్లను నమోదు చేసుకుని ఉత్సవానికి భాగస్వాములయ్యారు. పారదర్శకంగా చిట్టీలను సిద్ధం చేసి, భక్తుల సమక్షంలో లక్కీ డ్రా నిర్వహించగా, బహుమతులు పొందిన విజేతల పేర్లను ప్రకటించారు. బహుమతులను రేణుక చండికా సహిత అష్టాదశ శక్తి పీఠాల అమ్మవార్ల సమక్షంలో గురుదేవులు శివరాజయోగి కృష్ణస్వామీజీ వారు లక్కీ డ్రాలో విజేతలకు అందజేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ, “దసరా నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఈ లక్కీ డ్రా భక్తులకు ఒక ఆధ్యాత్మిక ఉత్సాహాన్ని కలిగించడం మాత్రమే కాదు, అమ్మవారి కరుణాస్వరూపం అందరికీ సమానంగా ఉందనే భావనను సాక్షాత్కరింపజేసింది. ఎవరికీ బహుమతి వచ్చినా, రాకపోయినా, అందరికీ అమ్మవారి ఆశీర్వాదం లభించిందనే నమ్మకం ఈ కార్యక్రమం ద్వారా భక్తుల హృదయాల్లో పునరుద్ధరించబడింది” అని పేర్కొన్నారు. ఈ మహా ఉత్సవాల్లో భాగంగా ఇలాంటి కార్యక్రమాలు భక్తులలో ఐక్యతను పెంపొందించడమే కాకుండా, పీఠం ఆధ్యాత్మిక సేవల ప్రాధాన్యతను మరింత విస్తృతంగా పరిచయం చేశాయి. దసరా పర్వదినాల్లో భక్తులు ఇంత పెద్ద సంఖ్యలో పాల్గొనడం అమ్మవారి పట్ల వారి విశ్వాసానికి నిదర్శనమని, ఈ లక్కీ డ్రా వారికొక చిరస్మరణీయ అనుభూతిగా నిలుస్తుందని నిర్వాహకులు అన్నారు.

# జాగృతిలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**చెన్నారావుపేట, అక్టోబర్ 3 (జనం సాక్షి):** చెన్నారావుపేట మండల కేంద్రంలోని జాగృతి పాఠశాలలో 1999 - 2000 సంవత్సరంలో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు సిల్వర్ జూబ్లీ సంవత్సరం సందర్భంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చదువుకున్న రోజుల్లో తమ చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకొని ఆనందంగా గడిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఈగ సత్యనారాయణ మాట్లాడుతూ క్రమశిక్షణ, అంకితభావం కలిగిన విద్యార్థులను తీర్చిదిద్దడంలో తమ వంతు బాధ్యతగా కృషి చేసినట్లు ఆయన అన్నారు. ప్రణాళికతో కూడిన శ్రమ ఎప్పటికైనా మంచి ఫలితాన్ని తీసుకువస్తుందని ఆయన అన్నారు. జాగృతి పాఠశాలలో చదువుకోవడం గర్వకారణమని, భవిష్యత్తులో సమాజ హితం కోసం సేవా కార్యక్రమాల్లో పాల్గొనన్నట్లు విద్యార్థులు తెలిపారు. పూర్వ విద్యార్థులు కాసుల రవికుమార్, బాలకృష్ణ సమన్వయ పరిచిన ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విజయ్, చంద్రమౌళి, వెంకటేశ్వర్లు, ప్రకాష్, బిక్షపతి, హరిప్రసాద్, పూర్వ విద్యార్థులు రాజేష్, రవి, అశోక్, కర్ణాకర్, రాధిక, కవిత, కోరె దేవేంద్ర, చెవ్వ దేవేంద్ర, రజిత, భవానిలు పాల్గొన్నారు.



# స్థానిక ఎన్నికల్లో బీజేపీ పార్టీకి అవకాశం ఇవ్వండి

- జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షులు సిరికొండ బలరాం

**ఏటూరునాగారం, అక్టోబర్ 03(జనంసాక్షి) :** మండల కేంద్రం లో బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు వినుకొల్లా చక్రవర్తి ఆధ్వర్యం లో ముఖ్యకార్యకర్తకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా జిల్లా బీజేపీ పార్టీ అధ్యక్షులు సిరికొండ బలరాం హాజరై మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చకుండానే ప్రజలను మరొకసారి స్థానిక ఎన్నికల్లో లబ్ది పొందడం కోసం ప్రయత్నం చేస్తున్నాయని అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజలకు ఇచ్చిన హామీలు మహిళలకు 2500రూపాయలు, తులం బంగారం ఇచ్చిన తర్వాత నే స్థానిక ఎన్నికల్లో ఓట్లు అడగాలని అన్నారు. అదేవిదంగా స్థానిక ఎన్నికల్లో బీజేపీ బలపరిచిన అభ్యర్థులను గెల్పించాలని అన్నారు. ఈ సమావేశం లో బీజేపీ రాష్ట్ర కౌన్సల్ నెంబర్ జహర్ లాల్, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి జాడి వెంకట్, బీజేపీ దళిత మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి డా జాడి రామరాజు నేత, జిల్లా ఉపాధ్యక్షులు జినుకుల కృష్ణకర్ రావు, భర్తపురం నరేష్ జిల్లా కార్యదర్శి, ఈక మహాలక్ష్మి, రాష్ట్ర గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షులు గండేపల్లి సత్యం, దళిత మోర్చా అధ్యక్షులు వావిలాల జనార్దన్, జిల్లా కౌన్సల్ నెంబర్ గద్దల హరి బాబు, మాజీ ఎంపీటీసీ ఎర్రల ఎల్లయ్య, మండల ప్రధాన కార్యదర్శి కర్నె సంపత్, గాడిచర్ల రాజశేఖర్, ఎల్కపల్లి శ్రీను వాస్, పలుక గంగ, ప్రేమలత, జగన్ తదితరులు పాల్గొన్నారు.



## వివాహిత అదృశ్యం



**చెన్నారావుపేట, అక్టోబర్ 3 (జనం సాక్షి) :** వివాహిత మహిళ అదృశ్యమైన సంఘటన మండలంలోని చెరువు కొమ్ము తండా గ్రామంలోని వాంకుడోత్ తండాలో శు క్రవారం వెలుగులోకి వచ్చింది. పోలీసుల కథనం ప్రకారం.. ఇదే తండాకు చెందిన బోడ ఝాన్సీ తన భర్త జవహర్ లాల్‌తో ఈనెల 2 వ తేదీన ఉదయం కుటుంబ విషయంలో గొడవ పడింది. అదే రోజు రాత్రి ఇంట్లో నుండి చెప్పకుండా వెళ్ళిపోయింది. చుట్టుపక్కల గ్రామాలు, బంధువుల ఇళ్లలో వెతికినా ఆమె ఆచూకీ దొరకలేదు. మహిళ భర్త జవహర్ లాల్ ఫిర్యాదు మేరకు కు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు చెన్నారావుపేట ఎస్సై రాజేష్ రెడ్డి తెలిపారు.

## ప్రత్యేక అలంకరణలో శ్రీ సిద్దేశ్వరుడు...



**చెన్నారావుపేట, అక్టోబర్ 3 (జనం సాక్షి) :** ఆశ్వీయుజమాస శుక్రవారం సందర్భంగా చెన్నారావుపేట మండల కేంద్రంలోని శ్రీ సిద్దేశ్వర ఆలయంలో శ్రీ సిద్దేశ్వరుడిని ప్రత్యేకంగా అలంకరించారు. ఆలయ అర్చకులు బిక్షమయ్య శాస్త్రి, సాయి శాస్త్రి, గణేష్ శాస్త్రిలు ప్రత్యేకంగా అలంకరించి అభిషేక పూజలను నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు.

## మృతుడి కుటుంబానికి పరామర్శ



**చెన్నారావుపేట, అక్టోబర్ 3 (జనం సాక్షి) :** మృతుడి కుటుంబాన్ని ట్రాక్టర్ ఓనర్ యూనియన్ అధ్యక్షులు గోడిశాల మల్లయ్య పరామర్శించారు. చెన్నారావుపేట గ్రామం లోని ఈర్య తండకు చెందిన ట్రాక్టర్ యూనియన్ సభ్యులు గుగులోతు బద్రు కుమారుడు రాజ్ కుమార్ కుక్క కాటుకు గురై శుక్రవారం తెల్లవారు జామున మృతి చెందాడు. శుక్రవారం అతని మృతదేహం పై పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఆయన వెంట ఉపాధ్యక్షులు చందు, కార్యవర్గ సభ్యులు వల్ల సదయ్య, పిట్టల అనిల్, రోడ్డ రవి, కుండే కర్ణాకర్ , లక్క ఇంద్రయ్య, జిడ్డి రాజు, జిడ్డి ప్రవీణ్, జిడ్డి బాబు, తదితరులు ఉన్నారు.

## దేవగిరిపట్నంలో వాలీబాల్ పోటీలు

- **ముఖ్య అతిధిగా పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్**



**ములుగు ప్రతినిధి, అక్టోబర్ 2 (జనంసాక్షి) :** ములుగు మండలం దేవగిరి పట్నంలో దసరా పర్వదినం పురస్కరించుకొని అంబేద్కర్ యూత్ అసోసియేషన్ సభ్యులు జన్ను ప్రశాంత్ ఆధ్వర్యంలో జరిగిన వాలీబాల్ పోటీలకు ముఖ్య అతిధిగా కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ పాల్గొని వాలీబాల్ పోటీలో గెలుపొందిన వారికీ బహుమతులు ప్రదానం చేశారు. వీరి వెంట మాజీ సర్పంచ్ ఇన్నారెడ్డి మరియు నడిగట్టు సుధాకర్ ఉన్నారు. ఈ సందర్బంగా పైడాకుల అశోక్ మాట్లాడుతూ, ముందుగా అందరికీ దసరా శుభాకాంక్షలు తెలియజేస్తూ గ్రామంలోని యువకులు ఉత్సాహంగా ఇటువంటి క్రీడల్లో పాల్గొనాలని, అలాగే యువత ముఖ్యంగా గ్రామ అభివృద్ధి పాటుపడాలని అన్నారు. అనంతరం క్రీడల్లో పాల్గొన్న యువకులను మరియు వాలీబాల్ క్రీడలు నిర్వహించిన జన్ను ప్రశాంత్ ను అభినందించారు. ఈ సందర్బంగా జన్ను ప్రశాంత్ మాట్లాడుతూ, నా కోరిక మేరకు ముఖ్య అతిగా విచ్చేసిన జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో పెద్ద ఎత్తున యువకులు గ్రామస్తులు అంబేద్కర్ యూత్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# ఘనంగా మహాత్మా గాంధీ జయంతి వేడుకలు

**చెన్నారావుపేట, అక్టోబర్ 3 (జనం సాక్షి) :** మహాత్మా గాంధీ 156 వ జయంతి వేడుకలను చెన్నారావు పేట మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ మండల అధ్యక్షులు సిద్దన రమేష్ జాతిపిత మహాత్ముని చిత్ర పటానికి పూలమాల వేసి నివాళ్ళర్పించారు.

**చెన్నారావుపేట, అక్టోబర్ 3 (జనం సాక్షి) :** బిఆర్ఎస్ ఆధ్వర్యంలో మండల పార్టీ కార్యాలయం ఆవరణలో గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీ చిత్రపటానికి బిఆర్ఎస్ మండల అధ్యక్షులు బాల్నె వెంకన్న పూలమాలవేసి నివాళులర్పించారు.

**మల్లూర్, అక్టోబర్ 3 (జనంసాక్షి) :** మండలం లోని పెద్దతుండ్ల గ్రామం లో గాంధీ జయంతిని పిఎసిఎస్ చైర్మన్ ఇప్ప మొండయ్య ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకొన్నారు. గాంధీ జయంతిని పురస్కరించుకొని పెద్దతుండ్ల గ్రామంలో గాంధీ విగ్రహనికి పూల మాల వేసి నివాళులు అర్పించడం జరిగింది.




**చెన్నారావుపేటలో..**



**చెన్నారావుపేటలో..**



**మల్లూర్‌లో..**

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత



**చిట్యాల, అక్టోబర్ 3 (జనంసాక్షి) :** మండలంలోని నైన్ పాక గ్రామానికి చెందిన మొకిడి రాజయ్య, మంద కళ్యాణి అనారోగ్యంతో ప్రైవేట్ హాస్పిటల్ లో చికిత్స పొందారు. కాగా శు క్రవారం స్థానిక సంస్థల ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి సహకారంతో రూ. 86 వేల సీఎంఆర్ చెక్కులను మాజీ జడ్పిటిసి గొర్రె సాగర్ బాధిత కుటుంబాలకు అందజేశారు. వారి వెంట బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు కట్టే కొళ్ళ రాజు, నాగుల సాంబయ్య, యాదండ్ల గట్టయ్య, కట్టెకొళ్ళ రాజు, సవిటి రవి, తొట్ల రవి,మేరుగు తిరుపతి, కొప్పుల తిరుపతి, రత్న తిరుపతి ,కంకణాల భాస్కర్ ,గుండు నాగేష్ ,క్రైరిక రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అమ్మవారికి వీడ్కోలు...



**చెన్నారావుపేట, అక్టోబర్ 3 (జనం సాక్షి) :** మండల కేంద్రంలోని శ్రీ సిద్దేశ్వర స్వామిఆలయం, అక్కల్ చెడ, ఎల్లయ్యగూడెం గ్రామాలలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శుక్రవారం దుర్గాదేవి అమ్మవారి నిమజ్జన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.

# ఘనంగా దసరా వేడుకలు...

**చెన్నారావుపేట, అక్టోబర్ 3 (జనం సాక్షి):** దసరా పండుగ వేడుకలను మండల ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. మండలంలోని 30 గ్రామాలలో గురువారం దసరా పండుగలు పురస్కరించుకొని ప్రజలు నూతన వస్త్రాలను ధరించి సాయంత్రం వేళలో బొడ్రాయిల వద్దకు వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

తాడిచర్ల లో ఘనంగా దసరా వేడుకలు

**మల్లూర్, అక్టోబర్ 3 (జనంసాక్షి) :** దసరా పండుగ అనేది చెడుపై మంచి విజయం సాధించటమే విజయదశమి అంటారు ఇది హిందువులకు అతి ముఖ్య మైన పండుగ. గురువారం రోజున మండల వ్యాప్తంగా దసరా పండుగను ఘనంగా జరుపుకొన్నారు. తెలంగాణ రాష్ట్ర ఐటి, పరిశ్రమలు శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ అధ్యక్షులు బడితేల రాజయ్య,పిఎసిఎస్ చైర్మన్ ఇప్ప మొండయ్య, మాజీ ఎంపి పి చింతల పల్లి మలహాల్ రావు మండల ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలిపారు.

ఘనంగా దసరా ఉత్సవాలు.

**చిట్యాల, అక్టోబర్ 3 (జనంసాక్షి) :** విజయదశమి పర్వదిన వేడుకలు మండలంలోని వివిధ గ్రామాలలో ఘనంగా జరిగాయి. విజయదశమి పర్వదినం సందర్భంగా గురువారం దేవాలయాలు ఆధ్యాత్మికతను సంతరించుకున్నాయి. భక్తుల రద్దీతో ఆలయాలన్నీ కిటకిటలాడాయి. అనంతరం రాత్రి మండల కేంద్రంలోని ఆంజనేయ స్వామి దేవాలయం వద్ద గల మైదానంలో ముఖ్యఅతిథిగా ఎస్సై శ్రావణ్ కుమార్ పాల్గొన్నారు.

స్థానిక పోలీస్ స్టేషన్లో ఘనంగా ఆయుధ పూజ విజయదశమి పర్వదినం సందర్భంగా స్థానిక పోలీస్ స్టేషన్లో సీఐ మల్లేష్ ఆధ్వర్యంలో ఎస్సై శ్రావణ్ కుమార్ సమక్షంలో ఘనంగా ఆయుధ పూజ చేశారు అనంతరం గాంధీ జయంతిని పురస్కరించుకొని గాంధీ చిత్రపటానికి పూలమాలు వేసి, ఘనంగా వేడుక నిర్వహించారు.



**చెన్నారావుపేటలో..**



**మల్లూర్‌లో..**



**చిట్యాలలో..**

# వైభవంగా దుర్గామాత శోభాయాత్ర



గంగారం..



కోమట్లగూడెం..



పరకాల..

**గంగారం, అక్టోబర్ 3 (జనం సాక్షి) :** మహబూబాబాద్ జిల్లా గంగారం మండలం జంగాలపల్లి గ్రామంలో శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. శరన్నవరాత్రుల ఉత్సవం అనంతరం కొమరం భీం యూత్ ఉత్సవ కమిటీ సభ్యులు అమ్మవారి కొన్ని చీరలను రూ 116లతో టోకెన్ తీసుకొని "లక్కీ డ్రా" లో పాల్గొన్నారు. మిగతా చీరలను వేలం వేయడం జరిగింది. మొదటి శ్రీ బాలా త్రిపుర సుందరి చీర ను రూ3016 మరియు శ్రీ దుర్గాదేవి అలంకరణకు కట్టించిన చీరలను భక్తులు రూ2016లకు వేలం పాడుకున్నారు. శ్రీ దుర్గా దేవి అమ్మవారికి ప్రసాదంగా పెట్టిన లడ్డును వేలంపాటలో భాగంగా జంగాలపల్లి గ్రామం ఈసం శిరీష సురేష్ దంపతులు రూ 11,116 లతో పాడుకున్నారు.

గంగారం మండల కేంద్రంలో కోమాట్లగూడెం గ్రామంలో శివాజీ యువజన సంఘం ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన దుర్గామాత విగ్రహాల శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. యూత్ కమిటీ వారు ప్రత్యేకంగా అలకరించిన వాహనంలో అమ్మవారి విగ్రహాన్ని ఉంచి శుక్రవారం రోజున జరిగిన ఊరేగింపులో గ్రామంలో ని మహిళలు, పెద్దలు, యువతీ యువకులు అటపాటలు, నృత్యాలు చేస్తు అంగరంగ వైభవంగా ఊరేగింపు సాగింది.

పరకాల, అక్టోబర్ 3 (జనం సాక్షి) : పరకాల పట్టణంలో శుక్రవారం రోజున దుర్గాదేవి నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా శోభాయాత్ర నిర్వహించారు. పరకాల పట్టణంలోని స్థానిక శ్రీ భవాని కుంకుమేశ్వర ఆలయం పూజారి సంపత్ కుమార్ ఆధ్వర్యంలో నవరాత్రులు ఘనంగా నిర్వహించారు. 11 రోజులుగా అమ్మవారు విశేష పూజలు అందుకున్నారు. శోభాయాత్రలో భవాని మాలాదారులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కొయ్యురు పోలీసు స్టేషన్‌లో ఆయుధ పూజ



**మల్హర్, అక్టోబర్ 3 (జనంసాక్షి) :** విజయదశమి దసరా వేడుకలు మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రజలు ఘనంగా నిర్వహించుకున్నారు. విజయదశమి సందర్భంగా మండలంలోని కొయ్యూర్ పోలీస్ స్టేషన్లో ఆయుధపూజను గురువారం ఎస్ఐ వడ్లకొండ నరేష్, ఎస్ఐ 2రాజన్ కుమార్ ల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. దసరా పండుగను పురస్కరించుకొని భక్తిశ్రద్ధలతో వేడుకలు నిర్వహించినట్లు ఎస్ఐ లు తెలిపారు. స్థానిక పోలీస్ స్టేషన్ లోని వాహనాలు, బైక్‌లు, కంప్యూటర్లు, తుపాకులు, ఇతర వస్తువులను పేద పండితుల మంత్ర ఉచ్చారణతో పూజలు నిర్వహించినట్లు తెలిపారు. మండలంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా బందోబస్తు నిర్వహించారు. ఈ విజయ దశమి సందర్భంగా మండల ప్రజలు ఆయురారోగ్యంగా ప్రశాంతమైన జీవితం గడపాలని ఆకాంక్షించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొయ్యురు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా విజయదశమి ఉత్సవాలు



స్టేషన్‌ఘన్‌పూర్‌లో..



గంగారంలో..

**స్టేషన్ ఘన్పూర్, అక్టోబర్ 03 (జనంసాక్షి) :** స్టేషన్ ఘన్పూర్ పట్టణ కేంద్రంతోపాటు మండలంలోని అన్ని గ్రామాల్లో దసరా ఉత్సవాలు ఘనంగా నిర్వహిం చారు. మండలంలోని తాటికొండ గ్రామంలో నిర్వహిం చిన దసరా ఉత్సవాలకు మాజీ సర్పంచ్ చల్ల ఉమా సుధీర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ చల్లా సుధీర్ రెడ్డి, శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం చైర్మన్ పండుగ భద్రయ్య, వివిధ పార్టీల నాయకులు, ప్రజలు హాజరై అర్చకుడు జీడికంటి వరుణాచార్యులు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొని జమ్మి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా సద్దుల బతుకమ్మ సందర్భంగా నిర్వహించిన బతుకమ్మపోటీలలో విజేత లైన వారికి మాజీ వైస్ ఎంపీపీ చల్ల సుధీర్ రెడ్డి బహు మతులు అందజేశారు. మండలంలోని అన్ని గ్రామాల ప్రజలందరూ దసరాపండుగను ప్రశాంత వాతావరణంలో జరుపుకునేలా సీఐ వేణు ఆధ్వర్యంలో ప్రత్యేక బందోబస్తు నిర్వహించారు. ఎలాంటిగొడవలు లేకుండా ప్రశాంత వాతావరణంలో దసరా ఉత్సవాలు విజయ వంతంగా నిర్వహించారు. అదేవిధంగా మండల కేంద్రం లోని పోలీస్ స్టేషన్లో విజయదశమి సందర్భంగా ఆయుధ పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీఐ వేణు,ఎస్ఐ లు వినయ్ కుమార్, రమేష్,పిట్ట రాజేష్, మనీషా, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

**గంగారం, అక్టోబర్ 3 (జనం సాక్షి) :** గంగారం మండలం కోమట్లగూడెం గ్రామంలో దసరా పండగని పురస్కరించుకొని రావణాసురుని వద కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించిన గ్రామస్తులు ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పెద్దలు పిల్లలు పాల్గొన్నారు

ఆత్మకూర్, సెప్టెంబర్ 3 (జనం సాక్షి) : నీరుకుళ్ళలో దసరా ఉత్సవాలు గురువారం రోజు అత్యంత ఆహ్లాదకరంగా, భక్తిశ్రద్ధలతో జరిగాయి.

## బైక్ ఢీకొని మహిళకు తీవ్ర గాయాలు..

**పెద్దవంగర, అక్టోబర్ 3 (జనం సాక్షి)** ద్విచక్ర వాహనం ఢీకొని మహిళకు తీవ్ర గాయాలు సంఘటన చోటుచేసుకుంది మహబూబాబాద్ జిల్లా పెద్దవంగర మండల కేంద్రంలో శుక్రవారం జరిగింది స్థానికుల వివరాల ప్రకారం పోలీస్ స్టేషన్ సమీపంలో హైదరాబాదు ప్రధాన రహదారి మండల కేంద్రానికి చెందిన మంచిల్ల వెంకటలక్ష్మి, వ్యవసాయ భూమి నుండి తనకున్నా బర్రెను కొట్టుకొని వచ్చే క్రమంలో బైక్ అదుపుతప్పి ఢీకొనడంతో తలకు బలమైన గాయం కావడంతో మెరుగైన వైద్యం కొరకు హనుమకొండ తరలించారు.

## నేడు విద్యుత్‌కు అంతరాయం

**మహదేవపూర్, అక్టోబర్ 3 (జనంసాక్షి) :** మహదేవపూర్ సబ్‌స్టేషన్ పరిధిలోని మహదేవపూర్ గ్రామవిద్యుత్ వినియోగదారులకు శనివారం రోజున మహదేవపూర్ సబ్ స్టేషన్ కు సంబంధించిన 11 కెవి లైన్ మరమ్మతుల దృష్ట్యా ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా అంతరాయం జరుగుతుందని మండల కేంద్రంలోని విద్యుత్ వినియోగదారులు సహకరించాగలరని విద్యుత్ శాఖ ఏఈ తమ ప్రకటనలో తెలిపారు.

## శ్రీరాజేశ్వరి దేవి అవతారంలో దుర్గాదేవి



**స్టేషన్ ఘన్పూర్, అక్టోబర్ 03 (జనం సాక్షి) :** మండలంలోని తాటికొండ గ్రామంలో గల శ్రీ కనకదుర్గా దేవి అమ్మవారి దేవాలయంలో శ్రీ దేవి శరన్నవరాత్రి మహోత్సవముల సందర్భంగా పదవ రోజు బుధవారం రోజున శ్రీ మహిషాసుర మర్దిని దేవి అవతరంలో దుర్గా దేవి అమ్మవారు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా అమ్మవారికి పంచామృత అభిషేకం, నిత్యహోమం, నిత్య పూర్ణాహుతి, కుంకు మార్చన,తదితరపూజలు అర్చకుడు జీడికంటి వరుణాచార్యులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ వైస్ ఎంపీపీ చల్లా సుధీర్ రెడ్డి, మాజీ సర్పంచ్ చల్లా ఉమా సుధీర్ రెడ్డి అమ్మవారి దగ్గర మొక్కులు చెల్లించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మాజీ వైస్ ఎంపీపీ చల్లా సుధీర్ రెడ్డి, మాజీ సర్పంచ్ చల్లా ఉమా సుధీర్ రెడ్డిలను ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు ఘనం గా సన్మానించారు. ప్రత్యేక పూజల అనంతరం తీర్థప్రసాద వితరణ నిర్వహించారు. సాయంత్రం దుర్గామాత దేవాలయం వద్ద అర్చకుడు మహిళలతో కుంకుమ పూజ చేయించారు. అనంతరం పూర్ణాహుతి కార్యక్రమం, జమ్మి పూజ నిర్వహించి అమ్మవారిని ప్రధాన వీధులగుండా డప్పు చప్పులతో ఊరేగింపు నిర్వహించారు. ఈకార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్య లో హాజరై శ్రీదుర్గాదేవి అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు తీసుకున్నారు. ఈకార్యక్రమంలో అర్చకుడు జీడికంటి వరుణాచార్యులు,దేవలయధర్మకర్తల మండ లి సభ్యులు, భవాని మాల దీక్ష తీసుకున్న సభ్యులు పండుగ రాజేశ్వర్, పండగ బుచ్చయ్య, పండుగ కనక య్య, పర్శ రాజు,పండుగ రవి, పండుగ సత్తయ్య, పండుగ గణేష్, కుంట రమేష్,శ్రీపతి రాజు, మారపాక నాగరాజు,శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం చైర్మన్ పండుగ భద్రయ్య, భక్తులు మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## నేడు కురుమ సంఘం ఆధ్వర్యంలో అలాయ్ బలాయ్



**చేర్యాల, అక్టోబర్ 3 (జనంసాక్షి) :** సిద్దిపేట జిల్లా కురుమ సంఘం ఆధ్వర్యంలో నేడు శనివారం జిల్లా కేంద్రంలోని పటేల్ గార్డెన్ లో అలాయ్-బలాయ్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కురుమ సంఘం జిల్లా అధ్యక్షులు కోరే ఎల్లయ్య, కురుమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అందెనాని బాబు తెలిపారు. జిల్లాలోని మండలాలు, గ్రామాల కురుమలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు.

# అంబులెన్స్ సర్వీస్‌ను ప్రారంభించిన యూనియన్ అధ్యక్షులు సత్యపాల్ రావు



**కాసిపేట అక్టోబర్ 3 (జనంసాక్షి) :** కాసిపేట మండలంలోని దేవాపూర్ అదాని సిమెంట్ కంపెనీలో అంబులెన్స్ సర్వీస్ ను యూనియన్ అధ్యక్షులు సత్యపాల్ రావు ప్రారంభించారు. అనంతరం తమ యూనియన్ గెలిచి 30 రోజుల్లో సాధించిన ప్రగతి నివేదికను యూనియన్ నాయకుల మరియు కార్మికుల సమక్షంలో ప్రెస్ మీట్ నిర్వహించి తెలియజేశారు. ఆయన మాట్లాడుతూ, దసరా బోనస్ ను గత యూనియన్ 2023-24 సంవత్సరానికి గాను1000 రూ మాత్రమే పెంచి చేతులు ఎత్తి వేశారని తమ యూనియన్ గెలిచిన తర్వాత యాజమాన్యంతో బోనస్ మీటింగ్ ఏర్పాటు చేసి 4000 పెంపు సాధించామని అన్నారు. మెడికల్ ఇన్సూరెన్స్(2,00,000 ) రెండు లక్షలు ఉంటే దానిని(4,00,000 ) నాలుగు లక్షలకు పెంచుతూ తల్లితండ్రులకు కూడా వర్తించే విధంగా అదాని మేనేజ్మెంట్ తో మాట్లాడడం జరిగిందని,క్వాటర్స్ కోసం ఎన్నో సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న 26 మంది పర్మినెంట్ కార్మికులకు క్వాటర్స్ అలాట్మెంట్ చేపించమని, పది సంవత్సరాలుగా రద్దు చేసిన అంబులెన్స్ ను పున ప్రారంభించామని, తెలిపారు. మూతపడ్డ మద్దిమడ గేటును కార్మిక కుటుంబాల మరియు ప్రజల సౌకర్యం కోసం తెరిపించామని, కాంట్రాక్ట్ కార్మికుడు శంకరయ్య చనిపోతే అంతక్రియలకు 50,000రూ వారి కుటుంబానికి 10,00,000రూ పైగా కాంపిన్సేషన్ మరియు కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించే ఏర్పాటు,కాంట్రాక్టులో సెమీస్కిల్డ్ చేయడం జరిగిందన్నారు. పర్మినెంట్ ఉద్యోగి శ్యామ్ మరణిస్తే ఆయన భార్యకు పర్మనెంట్ ఉద్యోగం ఇవ్వడానికి మేనేజ్మెంట్ ను ఒప్పించామన్నారు ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్స్ సతీష్ రెడ్డి,మెరుగు శంకర్, అచ్యుత్ రావు, యూనియన్ నాయకులు మరియు కార్మికులు పాల్గొన్నారు



## మాజీ ఎంపీపీ నునావత్ రమేష్ నాయక్

**గూడూరు, అక్టోబర్03 (జనంసాక్షి):** మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలంలోని మదనాపురం గ్రామానికి చెందిన మాజీ జడ్పిటిసి కోడిదల సంజయ్ కుమార్ తండ్రి రాములు,గూడూరు గ్రామ పంచాయతీలోని వెద్దెరగూడెం గ్రామానికి చెందిన గిరిశెట్టి ప్రశాంత్ కుమార్తె అనారోగ్యంతో మృతి చెందాగా శుక్రవారం కాంగ్రెస్ నాయకులతో కలసి వారి పార్థివా దేహాలకు నివాళులు అర్పించి,ప్రగాఢ సానుభూతిని తెలిపిన మాజీ ఎంపీపీ నునావత్ రమేష్ నాయక్. వారి సొసైటీ వైస్ చైర్మన్ వేం శ్రీనివాస్ రెడ్డి,ఎండీ యాకుబ్ పాషా, వెంట కన్నెబోయిన వెంకన్న,పెసరి శివ,కోరే కుమారస్వామి,గోపగాని యాదగిరి, హెచ్ శివ,బండారి యుగేందర్,ఎండీ రహీం, గొడుగు మునేష్,తదితరులు పాల్గొన్నారు.

## ఓడిసిఎంఎస్ చైర్మన్ పరామర్శ

**ఖానాపురం, అక్టోబర్ 3 (జనం సాక్షి):** ఖానాపురం మండలం బుధరావుపేట గ్రామానికి చెందిన కోడి భారతమ్మ శుక్రవారం మృతి చెందగా కోడి సి ఎం ఎస్ చైర్మన్ గుగులోతు రామస్వామి యుడు మృతురాలికి నివాళులర్పించారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుని వేడుకుంటూ వారి కుటుంబానికి మనోధైర్యాన్ని ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కాస ప్రవీణ్ కుమార్ , బిఆర్ఎస్ పార్టీ మండల యువ నాయకులు ,ముద్దంగుల సంపత్, ఊడుగుల రాజు యాదవ్ ,వారి కుటుంబాన్ని ఓదార్చడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



## మహాత్మాగాంధీ సేవలు మరువలేనివి



**నెరడిగొండ, అక్టోబర్ 3 (జనంసాక్షి) :** నేటితరం యువత గాంధీ మార్గంలో నడవాలని,వారి సేవలు మరువలేనిది అని ఆడే గంగారాం నాయక్ అన్నారు. గురువారం రోజున జాతిపిత మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా మండలంలోని వెంకటాపూర్ గ్రామంలో మహాత్మా గాంధీజీ జయంతిని ఘనంగా నిర్వహించారు. ముందుగామహాత్మాగాంధీ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతిఒక్కరు గాంధీ మార్గంలో నడవాలని, గాంధీజీ దేశానికి చేసిన సేవలను కొనియాడారు, వారు సూచించిన అహింసా మార్గంలో ముందుకు కొనసాగాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయక్ ఆడే గంగారాం నాయక్ రూప్లా కారోభారి రామ్ డావ్ గ్రామస్థులు ఆడే తుకారాం గోపీచంద్ ఆడే మురళి కృష్ణ పర్సురామ్ రాథోడ్ పరశురామ్ వెంకట్ రామ్ హేమ్లు గోపాల్ మూన్ సింగ్ శ్రీనివాస్ తుకారాం ప్రసాద్ మాస్ ఆడే లచ్చి రామ్ బాబూసింగ్ జాదవ్ మోహన్ ఉక్లా తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు



**పెద్దవంగర అక్టోబర్ 03(జనం సాక్షి) :** మండలంలోని ఆయా గ్రామాలలో ప్రతిష్టించిన దుర్గామాత ఉత్సవాలలో భాగంగా దేవి శరన్నవరాత్రి ముగింపు వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మండలంలోని ఉప్పరగూడెం గ్రామంలో ట్రాక్టర్ యూనియన్ అధ్యక్షుడు సాంబయ్య ఆధ్వర్యంలో ప్రతిష్టించిన దుర్గామాతకు గత తొమ్మిది రోజులుగా నిత్యం పూజలు అందుకున్న అమ్మవారి వస్త్రాలు, చీరలు, లడ్డులను వేలంపాటలో భక్తులు కైవసం చేసుకున్నారు. పూలతో శివలింగాన్ని ఏర్పాటు చేయడంతో గ్రామస్తులు ఆసక్తిగా తిలకించారు. అనంతరం అమ్మవారి శోభాయాత్ర గ్రామంలో వాడ వాడలా మహిళలు కోలాటాలు మంగళ హారతులతో స్వాగతం పలికారు. చిన్న పెద్ద తేడా లేకుండా అందరూ ముత్యాలు చేసుకుంటూ సంబురంగా గడిపారు. చివరికి చెరువు లో అమ్మవారి విగ్రహాన్ని నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో దుంపల సమ్మయ్య, వేణుసాగర్, రవి, వెంకటేష్, ఉప్పలయ్య, వెంకన్న మొదలగు వారు పాల్గొన్నారు.

## అనుమతి లేని బెల్ట్‌షాప్‌పై ముల్కనూర్ పోలీసుల దాడి

**భీమదేవరపల్లి, అక్టోబర్ 3(జనం సాక్షి) :** అనుమతి లేకుండా నడుస్తున్న బెల్ట్ షాప్‌పై ముల్కనూర్ పోలీసులు దాడి చేశారు. ముల్కనూర్ ఎస్సై రాజు తెలిపిన వివరాలు ఉన్నాయి. భీమదేవరపల్లి మండలంలోని గట్ల నర్సింగాపూర్ గ్రామంలో అనుమతి లేకుండా నడుస్తున్న బెల్ట్‌షాప్‌పై శుక్రవారం సాయంత్రం ముల్కనూర్ పోలీసులు దాడి చేశారు. ఈ దాడిలో రూ. 2,900 విలువైన మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నారు. బెల్ట్‌షాప్ నిర్వాహకురాలు రాజేశ్వరి పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. గ్రామాలలో ఎవరు కూడా అనుమతి లేకుండా మద్యం విక్రయం చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ మోహన్ బాబు, కాన్ ఉన్నారు.






## సాయిబాబా ఆలయంలో దసరా వేడుకలు

**నిర్మల్ రూరల్,అక్టోబర్ 3 (జనంసాక్షి) :** విజయదశమిని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని గండి రామన్న సాయిబాబా ఆలయంలో గురువారం దసరా వేడుకలను ఘనంగా నిర్వహించారు. సాయి పుణ్య తిథిని పురస్కరించుకొని ఆలయ పూజారులు ఉదయం నుంచే బాబా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అభిషేకం,అర్చన తదితర పూజాది కార్యక్రమాల అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలను అందజేశారు. మధ్యాహ్న హారతి తర్వాత పెద్ద సంఖ్యలో హాజరైన భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. సాయంత్రం విజయదశమిని పురస్కరించుకొని శమీ పూజ మహోత్సవాన్ని వేడుకగా నిర్వహించారు. సాయి దీక్ష సేవా సమితి ఆధ్వర్యంలో జరిగిన ఆయా కార్యక్రమాల్లో సమితి అధ్యక్షులు లక్కడి జగన్మోహన్ రెడ్డి,సభ్యులు పూదరి నరహరి, నారాయణరెడ్డి,జైపాల్ రెడ్డి, ఉప్పుల నందు,చౌదరి, కోల శంకర్,దశ గౌడ్,బాబన్న, రేఖ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా విజయదశమి ఉత్సవాలు



**స్టేషన్ ఘన్పూర్, అక్టోబర్ 03 ( జనం సాక్షి ) :** స్టేషన్ ఘన్పూర్ పట్టణ కేంద్రంతోపాటు మండలంలోని అన్ని గ్రామాల్లో దసరా ఉత్సవాలు ఘనంగా నిర్వహిం చారు. మండలంలోని తాటికొండ గ్రామంలో నిర్వహిం చిన దసరా ఉత్సవాలకు మాజీ సర్పంచ్ చల్ల ఉమా సుధీర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ చల్లా సుధీర్ రెడ్డి, శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం చైర్మన్ పందుగ భద్రయ్య, వివిధ పార్టీల నాయకులు, ప్రజలు హాజరై అర్చకుడు జీడికంటి వరుణాచార్యులు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొని జమ్మి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా సద్దుల బతుకమ్మ సందర్భంగా నిర్వహించిన బతుకమ్మపోటీలలో విజేత లైన వారికి మాజీ వైస్ ఎంపీపీ చల్ల సుధీర్ రెడ్డి బహు మతులు అందజేశారు. మండలంలోని అన్ని గ్రామాల ప్రజలందరూ దసరాపండుగను ప్రశాంత వాతావరణం లో జరుపుకునేలా సీఐ వేణు ఆధ్వర్యంలో ప్రత్యేక బందోబస్తు నిర్వహించారు. ఎలాంటిగొడవలు లేకుండా ప్రశాంత వాతావరణంలో దసరా ఉత్సవాలు విజయ వంతంగా నిర్వహించారు. అదేవిధంగా మండల కేంద్రం లోని పోలీస్ స్టేషన్లో విజయదశమి సందర్భంగా ఆయుధ పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీఐ వేణు,ఎస్ఐ లు వినయ్ కుమార్, రమేష్,పిట్ట రాజేష్, మనీషా, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## సైకిల్ ను ఢీ కొట్టిన ద్విచక్ర వాహనం

**ఒకరి మృతి...**

చెన్నారావుపేట, అక్టోబర్ 3 (జనం సాక్షి): సైకిల్ ను ద్విచక్ర వాహనం ఢీ: కొట్టడంతో సైకిల్ పై వెళుతున్న వ్యక్తి మృతి చెందిన సంఘటన చెన్నారావుపేట గ్రామ శివారులో ఉప్పరపల్లి కోనాపురం రోడ్డులో శుక్రవారం చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం... చెన్నారావుపేట గ్రామానికి చెందిన మరాఠీ బీరయ్య (45) అనే వ్యక్తి తన వృత్తిలో భాగంగా గొర్లను మేపి షెడ్డు వద్ద గొర్లను వదిలేసి సాయంత్రం వేళలో సైకిల్ పై తిరిగి చెన్నారావుపేటకు వస్తున్నాడు. అక్కల్ చెడ గ్రామానికి చెందిన కరెడ్ల శివ ద్విచక్ర వాహనంపై వెళ్తూ ప్రమాదవశాత్తు సైకిల్ ను ఢీ: కొట్టాడు. దీంతో అతనికి తీవ్ర గాయాలు అయ్యాయి. వెంటనే స్థానికులు గమనించి చికిత్స నిమిత్తం నర్సంపేట ఏరియా ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మృతి చెందినట్లు తెలిపారు. మృతుడికి భార్య, కుమారుడు, కూతురు ఉన్నారు.